epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్ : శనివారం - అక్టోబర్ 07-2023 పేజీలు : 3




## ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు ఐదు రోజుల కస్టడీ

3లో..



## సిరియా మిలిటరీ అకాడమీపై డ్రోన్ల దాడి

### 100 మందికి పైగా మృతి


**టీ మీడియా, అక్టోబర్ 6, సిరియా :**
సిరియాలో విషాదం నెలకొంది. మిలిటరీ అకాడమీపై డ్రోన్ల దాడి జరిగి 100 మందికిపైగా మృతి చెందారు. సుమారు 200 మందికి గాయపడ్డారు. హౌమ్స్ ప్రావిన్స్‌లో సైనిక కళాశాల గ్రాడ్యుయేషన్ వేడుక జరుగుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. చనిపోయినవారిలో మిలిటరీ క్యాడెట్స్ కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉన్నారు.

మిగతా 2లో..

## అణ్వాయుధ క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించాం

- రష్యా అధ్యక్షుడు పుతిన్

**టీ మీడియా, అక్టోబర్ 6, సోచి:**
అణ్వాయుధాలు మోసుకెళ్లే క్రూయిజ్ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. సోచి నగరంలోని వాల్దాయి ఫోరమ్‌లో మాట్లాడుతూ.. ఆయన ఈ విషయాన్ని తెలిపారు.



మిగతా 2లో..

# ఉద్యమానికి ఊపిరిలూదింది ఓరుగల్లు గడ్డ

## ఎవరో వస్తరు.. ఏదో చేస్తరని మోసపోవద్దు

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

**టీ మీడియా, అక్టోబర్ 6, వరంగల్ :**
తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్, హనుమకొండనే కదన రంగమైంది.. ఉద్యమానికి కేంద్ర బిందువైంది అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. పార్టీకి ఎప్పుడు బలం కావాలన్న మనం అతిపెద్ద ప్రజాగర్జన, బహిరంగ సభ ఇదే వరంగల్ గడ్డ, హనుమకొండ నియోజకవర్గంలో పెట్టుకున్నాం. 23 ఏండ్లలో ఎన్నో సందర్భాల్లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది ఈ ఓరుగల్లు గడ్డనే. మీకందరికి రుణపడి ఉంటాం. ఓరుగల్లు బిడ్డలకు శిరసు వంచి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్‌లో వేల కోట్ల రూపాయాలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు రాగానే సంక్రాంతికి గంగిరెద్దుళ్లోళ్లు వచ్చినట్లు ప్రతిపక్షాలు వస్తాయి. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు.. కేసీఆర్ పథకాలను కాపీకొట్టి, నాలుగు ఓట్లు డబ్బాలో వేయించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. చరిత్రలో వాస్తవాలు దాచిన దాగవు అని మంత్రి తెలిపారు. 1956లో హైదరాబాద్ సంస్థానం ఒక రాష్ట్రంగా ఉంటే.. బలవంతంగా తీసుకుపోయి ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్సే. 1968లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఖమ్మం, వరంగల్‌లో అందరూ కలిసి కదం తొక్కితే, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే ఆ రోజు కర్కశకంగా 370 మంది పిల్లల్ని పిట్టల్లా కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ ప్రజలు 1971లో మర్రి చెన్నారెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రజా సమితికి ఆనాటి పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాలకు గానూ 11 స్థానాలను గెలిపించారు. మొత్తం భారతదేశానికి వినపడేటట్టు తీర్పు ఇచ్చారు. మా తెలంగాణ మాకు ఇవ్వాలని ఇందిరా గాంధీని డిమాండ్ చేశారు. మళ్లీ మోసం చేసి 11 మంది ఎంపీలను కాంగ్రెస్‌లో కలుపుకున్నారు. తెలంగాణ వాదాన్ని తొక్కేశారు. మళ్లీ 30 ఏండ్ల తర్వాత గులాబీ జెండా 2001లో ఎగిరితే.. మళ్లీ అదిరిపోయి తెలంగాణ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ అందిపుచ్చుకుంది. తెలంగాణ ఇస్తామని 2004లో మాటిచ్చింది. తెలంగాణ తప్పకుండా ఇస్తామని నమ్మబలికి పొత్తు పెట్టుకుంది. అలా 2004 నుంచి 2014 వరకు పదేండ్లు సావగొట్టింది. వేల మంది చావులను కండ్ల చూసింది. మీ అందరి పోరాటంతో ప్రజాశక్తి ముందు తలవంచక తప్పని పరిస్థితి వస్తే అనివార్యంగా కాంగ్రెస్, బీజేపీ కలిసొచ్చాయి. విధి లేని పరిస్థితుల్లోనే తెలంగాణ జపం చేశారని కాంగ్రెస్, బీజేపీపై కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎవరో వస్తరు.. ఏదో చేస్తరని మోసపోవద్దని జనాలకు మంత్రి కేటీఆర్ సూచించారు. కొంతమంది వచ్చి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని.. ఒక్క ఛాన్స్ కాదు.. 11 ఛాన్స్‌లు .. 55 ఏండ్లు అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు మరి రైతులకు పైసలు ఇవ్వాలనే సోయి ఎందుకు లేదు? రైతుకు పెట్టుబడి ఇవ్వాలనే ఆలోచన ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. ఇవాళ కేసీఆర్ నాయకత్వంలో 73 వేల కోట్ల రూపాయలు ఈ ఐదారేండ్లలో 70 లక్షల మంది రైతుల ఖాతాలో పడ్డాయన్నారు.

ఇదివరకు ఉన్న వాళ్లు మంచి నీళ్లు ఇవ్వాలనే ఆలోచన చేసింర్రా అని ప్రశ్నించారు. అదే కేసీఆర్ నాయకత్వంలో మిషన్ భగీరథ కార్యక్రమం కింద 43 వేల కోట్లు ఖర్చు చేసి బ్రహ్మాండంగా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాకముందు ఆనాడు కరెంటు ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లయ్యిందనేది ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు.






# పాలకుర్తిలో జెండా పాతేదెవరు?

- ఓటమెరుగని ఎర్రబెల్లి
- ఝాన్సీరెడ్డికే రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్
- తిరుపతిరెడ్డి తిరుగుబాటు!
- బీజేపీలో కనబడని జోష్

**టీ మీడియా, అక్టోబర్ 6,వరంగల్ :**
40 ఏళ్ల రాజకీయం.. ఒక్కసారీ ఓటమి ఎరుగని అనుభవం.. అధికార పార్టీ అండదండలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్న నేత ఒకవైపు.. అసలు ఎలాంటి రాజకీయం అనుభవం లేని.. క్షేత్రస్థాయిలో పెద్దగా పరిచయం లేని మహిళా నేత మరొక వైపు.. అధికార బీఆర్ఎస్‌లో ఎదురేలేని నేత ఎర్రబెల్లి.. పార్టీ చీఫ్ అండదండలతో పోటీకి సై అంటున్న కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి మధ్య ఆసక్తికర సమరానికి వేదిక కాబోతోంది పాలకుర్తి.. ప్రాచీన సాంస్కతిక నేపథ్యం ఉన్న పాలకుర్తిలో తాజా రాజకీయం గరంగరంగా మారుతోంది.. మంత్రి ఎర్రబెల్లిని ఓడించడమే లక్ష్యంగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాలకుర్తిలో కొత్త ప్రయోగం చేస్తున్నారు. రాజకీయ ఓనమాలు కూడా తెలియని ఓ ఎన్ఆర్ఐని తీసుకొచ్చి ఎర్రబెల్లితో సమరానికి రెడీ చేస్తున్నారు. దీంతో పాలకుర్తి పోరు ఆసక్తిరేపుతోంది.



ఈ రసవత్తర పోరులో గెలిచేది ఎవరు? పాలకుర్తిపై జెండా పాతేదెవరు? పాలకుర్తి అంటేనే చైతన్యం. తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాట స్ఫూర్తికి అడ్డాగా నిలిచింది పాలకుర్తి. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బంధగి వంటి అమరుల వీరత్వం ఈ నియోజకవర్గం సొంతం. బమ్మెర పోతన, పాల్కురి సోమనాథుడు పుట్టిన గడ్డ కూడా ఇదే. ఒకవైపు సాయుధ విప్లవం.. మరోవైపు ప్రాచీన సాహిత్యంతో మమేకమైన పాలకుర్తి ప్రాంతం చైతన్యానికి మారుపేరుగా నిలుస్తోంది%ా% ఒకప్పుడు చెన్నూరు నియోజకవర్గంగా పరిధిలో ఉండే పాలకుర్తి.. 2009లో కొత్తగా ఏర్పాటైంది. అప్పటివరకు వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు.. 2009 నుంచి పాలకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. సుమారు 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఓటమన్నది ఎరుగని నేతగా రికార్డు సష్టించారు ఎర్రబెల్లి.

### అత్యధికంగా బీసీ ఓటర్లు

1957లో చెన్నూరు నియోజకవర్గం ఏర్పడితే.. 2009లో డీలిమిటేషన్ తర్వాత అది పాలకుర్తిగా అవతరించింది. నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 37 వేల 750 మంది ఓటర్లు ఉన్నారు. తొర్రూరు మున్సిపాలిటీతోపాటు తొర్రూరు గ్రామీణ, పెద్దవంగర, కొడకండ్ల, పాలకుర్తి, రాయపర్తి, దేవరుప్పుల మండలాలు నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. అత్యధికంగా బీసీ ఓటర్లు ఉన్నారు. గెలుపు ఓటములను నిర్దేశించేది వీరే. ఇందులో గొల్లకురుమలు అత్యధిక శాతం ఓట్లను కలిగి కీలకంగా ఉండగా తరువాత స్థానంలో గౌడ, ముదిరాజ్, పద్మశాలీ సామాజిక వర్గాలు కీలక భూమిక పోషించనున్నారు. పార్టీల గెలుపును నిర్దేశించడంలో ప్రధానంగా ఎస్టీ లంబాడాలు, ఆతర్వాత ఎస్సీల పాత్రే నియోజకవర్గంలో కీలకం. తొర్రూరు మండలం, మున్సిపాలిటీలో 62 వేల 264 ఓట్లతో విజేతలను నిర్ణయిస్తుంది.

మిగతా 2లో..




## రజాకార్లతో పొత్తు

- పీఎం ఆవాస్ యోజన ద్వారా రెండున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
- బీఆర్ఎస్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు బోగస్
- మజ్లిస్‌కు ఊడిగం చేస్తోంది
- బీజేపీ.. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**టీ మీడియా, అక్టోబర్ 6,హైదరాబాద్ :**
మోదీ పర్యటన తర్వాత తెలంగాణా రాజకీయ వాతావరణంలో మార్పు వచ్చిందని, బీఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యామన్న వార్తల్ని గట్టిగా తిప్పికొట్టినట్టయిందని అభిప్రాయపడ్డారు నేతలు. పీఎం ఆవాస్ యోజన ద్వారా తెలంగాణలో రెండున్నర లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్తున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లు బోగస్ అనీ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మజ్లిస్‌కు ఊడిగం చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ గెలుపు తెలంగాణాకు ప్రమాదకరమని బీఆర్ఎస్‌పై జేపీ నడ్డా విమర్శనాస్త్రాలు సంధించారు.


## కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక..

**టీ మీడియా, అక్టోబర్ 6,న్యూఢిల్లీ:**
బిఆర్ఎస్ ఎంఎల్‌సి కసిరెడ్డి నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు ఠాకూర్ బాలాజీ సింగ్ తోపాటు కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వందలాది మంది వారి మద్దతుదారులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కసిరెడ్డి నారాయణరెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు ఠాకూర్ బాలాజీ సింగ్, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులతోసహా 100 మందికిపైగా తమ మద్దతుదారులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా తెలిపింది. టిపిసిసి అధ్యక్షుడు ఎ. రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో 17 రోజులు కొనసాగిందని, ఆ తర్వాత తెలంగాణలో సిడబ్లుసి సమావేశం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు,అప్పటి యుపిఎ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని ఆయన తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ కోసం తమ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని ఆయన తెలిపారు.




## చంద్రబాబు పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రిజర్వు

**టీ మీడియా, అక్టోబర్ 6,విజయవాడ:**
స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే.. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు ముగిసిన అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరిస్తామని తెలిపింది. బెయిల్ పిటిషన్‌పై గురువారమే చంద్రబాబు తరఫు న్యాయవాదుల వాదనలు పూర్తి కాగా.. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మరికొన్ని వాదనలు వినిపిస్తానని కోర్టును కోరారు. దీంతో నేడు ఆయన మరికొన్ని అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఆ తర్వాత సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదిస్తూ బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకోవాల్సి ఉందని.. చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలని కోరారు. అనంతరం చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒకసారి చంద్రబాబును పోలీసు కస్టడీకి ఇచ్చారని.. రెండోసారి ఇవ్వాల్సిన అవసరం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.



## 18 కొత్త ఫైర్ స్టేషన్లు ప్రారంభించిన హోంమంత్రి

**టీ మీడియా, అక్టోబర్ 6, ,హైదరాబాద్ :**
ఇటీవల కాలంలో జరిగిన అగ్నిప్రమాదపు ఘటనలలో, వరదలలో అగ్నిమాపక సిబ్బంది పడిన శ్రమ వర్ణతీతం. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో అయిన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. అగ్నిప్రమాదపు ఘటనలలో, వరదలలో వేలాది మంది జీవితాలను కాపాడి శభాష్ అనిపించుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఫైర్ అవుట్ పోస్టులతో సహా 146 అగ్నిమాపక కేంద్రాలు ఉండగా 2,734 సిబ్బందితో 772 అగ్నిమాపక ఇతర వాహనాలతో ప్రస్తుతం పని చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు డిపార్ట్‌మెంట్‌లో 1841 మ్యాన్ పవర్ ఉండగా 93 అగ్నిమాపక కేంద్రాలు ఉండేవి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అగ్నిమాపక కేంద్రాలలో 46 శాతం సిబ్బందిలో 49 శాతం, అగ్నిమాపక వాహనాలలో 182 శాతం వృద్ధి చెందింది. ప్రభుత్వం సరికొత్త అగ్నిమాపక వాహనాలను సైతం కొనుగోలు చేయడంతో రాష్ట్రంలోని అగ్నిప్రమాద సమయంలో.. బాధితుల ప్రాణాలు రక్షించడం, ఆస్తులను కాపాడటానికి అవసరమైన అధునాతన పరికరాల సైతం అందుబాటులోకి వచ్చాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా మరో 18 ఫైర్ స్టేషన్లు ప్రజల ముందుకు తీసుకొని వచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఎల్బీనగర్‌లోని ఫైర్ స్టేషన్ ప్రారంభించిన మహమ్మద్ అలీ మిగిలిన 17 ఫైర్ స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలో అలంపూర్, నారాయణపేట్ జిల్లాలో మక్తల్, మేడ్చల్ మల్కాజ్గిరి, ఎల్బీనగర్, అంబర్పేట్, జూబ్లీహిల్స్, చంద్రయనగుట్ట, రాజేంద్రనగర్, షాద్నగర్ ,స్టేషన్ ఘన్పూర్ డోర్నకల్ ,నర్సాపూర్, హుస్నాబాద్, కల్వకుర్తి, బాల్కొండ, ధర్మపురి, పినపాక, నందిపేట్‌లలో ఫైర్ స్టేషన్స్ ను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిప్రమాదం, వరదలు వంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొనేందుకు ఫైర్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకొని వచ్చారు. నగరంలో జరిగిన వరుస అగ్నిప్రమాదలు నగరవాసులకు కంటి మీద కునుకులేకుండా చేశాయి. ఎంతో మంది పనులు, చదువు నిమిత్తం నగరానికి వచ్చి మృత్యువాత పడుతున్నారు. ఇంకా ఆ కుటుంబాలు తీరని విషాదంలో ఉన్నాయి. అలాంటి విపత్కర సందర్భంలో దట్టమైన పొగలు ఉన్న ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది ఎంతో మంది ప్రాణాలను రక్షించి, సురక్షితంగా వారిని కాపాడారు. డెక్కల్ మాల్, రూబీ మోటార్స్, పాలిక బజార్, సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ లాంటి ఘోరమైన అగ్నిప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అలాంటి సమయంలో అగ్నిమాపక సిబ్బంది గంటల పాటు శ్రమించి ఎంతో మంది కుటుంబాలలో వెలుగులు నింపారు.



## గృహలక్ష్మి, దళిత బంధు కోసం సంబంధిత కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**టీ మీడియా, అక్టోబర్ 6, కోదాడ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి గృహలక్ష్మి మరియు దళిత బంధు స్కీం లలో లబ్ధిదారులు ఎంపిక కొరకు దరఖాస్తు చేయనివారు కోదాడ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఇంకా దరఖాస్తు చేయనివారు సంబంధిత కార్యాలయ లలో చేసుకోవాలని తెలియడం జరిగినదిఎవరు దళారులను నమ్మి మోసపోవద్దని, ఇప్పటి వరకు ఎలాంటి పేర్లు లిస్ట్ చేయలేదని, ఎలాంటి వదంతులు నమ్మవద్దని చెప్పడం జరిగినది. సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపిన తరువాతనే లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలియ జేసినారు.

# ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు ఐదు రోజుల కస్టడీ

**టీ మీడియా, అక్టోబర్ 6, న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఆప్ నేత సంజయ్ సింగ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) విచారిస్తోంది. ఈ కేసులో సంజయ్ సింగ్ కీలక కుట్రదారుడు అని పేర్కొనడంతో ఢిల్లీ కోర్టు ఐదు రోజుల కస్టడీకి అప్పగించింది. ఆప్‌నేతకు ఓ వ్యాపారవేత్త రూ. 2 కోట్లు ఇచ్చాడని, ఈ మొత్తం ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మనీ ట్రయల్స్‌లో భాగమని ఈడి కోర్టుకు తెలిపింది. ఇటీవల అప్రూవర్‌గా మారిన దినేష్ అరోరాతో పాటు పలువురు నిందితులతో సంజయ్ సింగ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఈడి పేర్కొంది. సంజయ్ సింగ్ ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉండేలా లిక్కర్ పాలసీని రూపొందించారని, ఇది నేరపూరిత కుట్రగా పేర్కొంది. ఆప్ ఎంపి నివాసం నుండి డిజిటల్ సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నామని కోర్టుకు తెలిపింది. అరోరాకు చెందిన సర్వేష్ అనే ఉద్యోగి ఈ నగదును ఇచ్చినట్లు ఆరోపించింది. దీంతో ఈ కేసులో నేరుగా అతని పాత్ర ఉందని ఇడి న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో ఢిల్లీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కె.నాగ్‌పాల్ సంజయ్ సింగ్‌కు అక్టోబర్ 10 వరకు కస్టడీ విధించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఆప్ నేత, ఎంపి సంజయ్ సింగ్‌ను ఈడి బుధవారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఇండియా



కూటమి కింద ఏకం కావడంతో బిజెపికి ఓటమి భయం పట్టుకుందని ఆప్ ఎద్దేవా చేసింది. అందుకే ప్రతిపక్ష నేతలు లక్ష్యంగా దాడులు, అరెస్టులు జరుగుతున్నాయని విమర్శించింది. న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఆప్ నేత సంజయ్ సింగ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) విచారిస్తోంది. ఈ కేసులో సంజయ్ సింగ్ కీలక కుట్రదారుడు అని పేర్కొనడంతో ఢిల్లీ కోర్టు ఐదు రోజుల కస్టడీకి అప్పగించింది. ఆప్‌నేతకు ఓ వ్యాపారవేత్త రూ. 2 కోట్లు ఇచ్చాడని, ఈ మొత్తం ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మనీ ట్రయల్స్‌లో భాగమని ఈడి కోర్టుకు తెలిపింది. ఇటీవల అప్రూవర్‌గా మారిన దినేష్ అరోరాతో పాటు పలువురు నిందితులతో సంజయ్ సింగ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఈడి పేర్కొంది. సంజయ్ సింగ్ ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉండేలా లిక్కర్ పాలసీని రూపొందించారని, ఇది నేరపూరిత కుట్రగా పేర్కొంది.

ఆప్ ఎంపి నివాసం నుండి డిజిటల్ సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నామని కోర్టుకు తెలిపింది. అరోరాకు చెందిన సర్వేష్ అనే ఉద్యోగి ఈ నగదును ఇచ్చినట్లు ఆరోపించింది. దీంతో ఈ కేసులో నేరుగా అతని పాత్ర ఉందని ఇడి న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో ఢిల్లీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కె.నాగ్‌పాల్ సంజయ్ సింగ్‌కు అక్టోబర్ 10 వరకు కస్టడీ విధించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఆప్ నేత, ఎంపి సంజయ్ సింగ్‌ను ఈడి బుధవారం అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఇండియా కూటమి కింద ఏకం కావడంతో బిజెపికి ఓటమి భయం పట్టుకుందని ఆప్ ఎద్దేవా చేసింది. అందుకే ప్రతిపక్ష నేతలు లక్ష్యంగా దాడులు, అరెస్టులు జరుగుతున్నాయని విమర్శించింది.

# సహానం కోల్పోయిన హోం మంత్రి

- తలసాని గన్ మెన్ చెంప చెళ్



**టీ మీడియా, అక్టోబర్ 6,హైదరాబాద్ :** తెలంగాణ హోమ్ శాఖా మంత్రి మహమూద్ అలీ సహనం కోల్పోయారు. సెక్యూరిటీ గార్డ్ పై చేయి చేసుకున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన సెక్యూరిటీ గార్డ్ పై చేయి చేసుకున్నారు. తలసానికి పుట్టిన రోజు వేడుకలకు హాజరైన మహమూద్ అలీ.. శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. తరువాత అక్కడున్న సెక్యూరిటీ గార్డ్ తలసానికి ఇచ్చేందుకు ఫ్లవర్ బొకే ఏది అని అడిగారు. ఈ క్రమంలోనే అతను తెలీదని చెప్పినట్లుగా కనిపిస్తోంది. దీంతో సహనం కోల్పోయిన మహమూద్ అలీ ఆగ్రహం వ్యక్తం చేస్తు అతని చెంప చెళ్లుమనిపించారు. దీంతో అతను నిస్సహాయంగా చూస్తుండిపోయారు. వెనుక ఉన్న వ్యక్తుల దగ్గర నుంచి బొకే తీసుకుని మంత్రికి అందించారు., మంత్రి మహమూద్ అలీ మృదుస్వభావి అని మైక్ లో చెబుతున్నప్పుడే ఆయన తన వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేయడం గమనార్హం. ఈ దశ్యాన్ని చూసిన తలసాని శ్రీనివాస్ యాదవ్.. మహమూద్ అలీని నవ్వుతూనే ఆలింగనం చేసుకుని సముదాయించారు. మంత్రి మహమూద్ అలీ చేతివాటం వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది చూసిన నెటిజనులు మంత్రి వ్యవహార శైలిపై విమర్శలు గుప్పిస్తున్నారు. మంత్రి అహంకారపూరితంగా వ్యవహరించారని, గన్‌మెన్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ సామాజిక హక్కుల కార్యకర్త అవార్డు గ్రహీత

### రాజలింగు మోతే




**టీ మీడియా, అక్టోబర్ 6, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకష్ణాపూర్ లోని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతే కు ఉత్తమ సామాజిక హక్కుల కార్యకర్త అవార్డును జ్ఞాన్ ఉదయ్ ఫౌండేషన్ బహుకరించడం జరిగింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ చేతుల మీదుగా శుక్రవారం రాజలింగు మోతె స్వీకరించారు. అంతకు ముందు కమిషన్ సభ్యునిగా ఎన్నికైన రేణికుంట్ల ప్రవీణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గుర్తించి ఇండియన్ ఐకాన్ అవార్డు ప్రదానం చేసిన జ్ఞాన్ ఉదయ్ ఫౌండేషన్ వారికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్‌ను అవమాన పరిచిన కార్యదర్శి

- మండల అధికారి పై ఆగ్రహం



**టీ మీడియా, అక్టోబర్ 6, ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేంద్రంలో గ్రామ సర్పంచ్ లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమం చేయడం పై లేడి సర్పంచ్ అయిన తుటి రజిత ను అవమాన పరిచారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు చొప్పరి సాధానందం మండల అధ్యక్షులు దొడ్ల బాలాజీ బోలేని బుచ్చమ్ రావు విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ.. సర్పంచ్ లేకున్న బతుకమ్మ చీరల పంపిణి చేసినందుకు ఎంపీడీఓ కలికోట శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి సంతోష్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ తుటి రజిత రఫి వారు మాట్లాడుతూ. గురువారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమానికి ఎంపీడీఓ కార్యదర్శి ఫోన్ చేసి గ్రామ పంచాయతీ కార్యాలయంకు రమ్మని అన్నారు. కానీ నేను ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ కు వెళుతున్న అని చెప్పాను. చీరల పంపిణి కార్యక్రమం మరుసటి రోజు పెడదాం అని ఎంపీడీఓ చెప్పడం జరిగింది. అయినా కానీ మండల అధికారి చీరల పంపిణి కార్యక్రమం లో నేను లేకపోవడం ప్రజల్లో అవమాన%శీ%గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక గ్రామ సర్పంచ్ అయినా నన్నే ఇంత అవమానం పరిచారు. సామాన్య ప్రజల పట్ల ఏవిధంగా ఉంటున్నారో అని అర్థం చేసుకోవచ్చు. దీని పై కలెక్టర్ కు వినతి పత్రం అందిచి అధికారుల పై చర్యలు తీసుకోవలని ప్రజా ప్రతినిధి లు కోరారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక



**టీ మీడియా, అక్టోబర్ 6, జన్నారం:** జన్నారం మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జన్నారం మండల అధ్యక్షుడుగా కందుల రమేష్ (సివిఆర్ ), ప్రధాన కార్యదర్శిగా నిజామోద్దీన్ (ప్రైమ్ 9 న్యూస్ ), ఉపాధ్యక్షులుగా కొండపల్లి ప్రశాంత్ (టీ న్యూస్ ),కోశాధికారిగా ఎర్రం తిరుపతి (రాజ్ న్యూస్ ), సంయుక్త కార్యదర్శులుగా బుర్ర శ్రీనివాస్ (%టా% 6),రాజేష్ (6టీవీ ), ప్రచార కార్యదర్శిగా అజ్మత్ శరీఫ్ (సిటీ న్యూస్ ), కార్యవర్గ సభ్యులుగా సందినేని శ్రీనివాస్ (స్టూడియో 18), సంతోష్ చారీ, నందనకారి మహేష్,(న్యూస్ నౌ ),పేరం మహేందర్ (స్నేహ టీవీ), ముఖ్య సలహాదారులుగా తాటి శ్రీనివాస్(మహా న్యూస్) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కందుల రమేష్,నిజామోద్దీన్ లు మాట్లాడుతూ.. ప్రజలకు, పాలకులకు,అధికారులకు మధ్య వారధిలా పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని, అలాగే ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం కషి చేస్తూ,సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా పాటుపడతామని తెలిపారు.

## శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**టి మీడియా, అక్టోబర్ 6, మేళ్ళ చెరువు:** మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ ఛైర్మన్ వెంకట రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా ఆలయ అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు, పాల్గొన్నారు.




## ఆర్కేపిలో బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

- ఎమ్మెల్యే బాల్క సుమన్

**టీ మీడియా, అక్టోబర్ 6, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్కసుమన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ఆడపడుచు కొత్త బట్టలతో బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా బతుకమ్మ చీరలను ఆడపడుచులందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . అలాగే యూత్ పిల్లలందరూ శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండాలని స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కమిషనర్ వెంకటనారాయణ, పట్టణ ఇన్చార్జ్ గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు, మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిస్మిస్ కార్మికుల సర్క్యులర్ వలన తీవ్ర అన్యాయం

- డిస్మిస్ కార్మికుల ఆవేదన



**టీ మీడియా, అక్టోబర్ 6, గోదావరిఖని :** గోదావరిఖని జవహర్ నగర్ లోని సింగరేణి స్టేడియంలో శుక్రవారం 2019 నుండి 2022 వరకు డిస్మిస్ అయిన రామగుండం ఏరియా ఆర్జి 1 ఆర్జీ 2,ఆర్జి 3, శ్రీరాంపూర్ ఏరియా, మందమర్రి కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019-2022డిస్మిస్ కార్మికుల సర్కులర్ వలన తీవ్ర అన్యాయం జరిగిందని కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్న హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు,బిఎంఎస్,యూనియన్ సంఘాల నాయకులు మాకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి నుండి ఎలాంటి షరతులు లేని,%శ్రీ%వన్ టైం సెటిల్మెంట్ కింద డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం కల్పిస్తాము అని మభ్యపెట్టి, సింగరేణి డిస్మిస్ కార్మికులను టీబీజీకేఎస్ యాజమాన్యం మోసం చేసింది. 2 సంవత్సరాలలో వరుసగా 100 మస్టర్లు అనే లీటికేషన్ పెట్టి 95% మంది నష్టపోయేలా సర్కులర్ ను విడుదల చేసింది. ఇట్టి విషయంలో ఎవరికీ న్యాయం జరగలేదు. ఎలాంటి షరతులు లేకుండా, వన్ టైం సెటిల్మెంట్ కింద డిస్మిస్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాము. ఇట్టి విషయంలో టీబీజీకేఎస్ తీసుకువచ్చిన ఈ సర్కులర్ వల్ల మాకు చావు తప్ప ఇంకోదారి కనిపించడం లేదు అని తెలియజేస్తున్నాం. అన్ని యూనియన్ సంఘాలు చొరవ తీసుకొని, యాజమాన్యం తో చర్చలు జరిపి షరతులు లేని సర్కులర్ నీ తీసుకురావాలని డిస్మిస్ కార్మికుల తరుపున కోరుకుంటున్నాం. మమ్ములనే నమ్ముకొని బ్రతుకుతున్న మా కుటుంబాలకు అన్ని యూనియన్ల సంఘాల ద్వారా న్యాయం జరుగుతుంది అని ఆశిస్తున్నమని అన్నారు. ఈ సమావేశంలో పలువురు డిస్మిస్ కార్మికులు పాల్గొన్నారు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం..

- ఏడుగురు సజీవదహనం



**టీ మీడియా, అక్టోబర్ 6, ముంబై:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని గోరేగావ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గోరేగావ్‌లోని ఓ ఏడంతస్థుల భవనంలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో ఏడుగురు సజీవదహనమయ్యారు. మరో 40 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నికీలల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడినవారిలో 12 మంది పురుషులు, 28 మంది మహిళలు ఉన్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. కాగా, మంటల్లో పలు ద్విచక్రవాహనాలు, కార్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## 40కి చేరిన సిక్కిం వరద మతుల సంఖ్య




**టీ మీడియా, అక్టోబర్ 6, గ్యాంగ్‌టక్ :** సిక్కింలో సంభవించిన ఆకస్మిక వరదల మతుల సంఖ్య 40కి చేరింది. తీస్తా నది నుండి 22 మతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. మంగళవారం అర్థరాత్రి కురిసిన కుంభవష్టితో తీస్తానదికి వరద పెరిగిన సంగతి తెలిసిందే. ఈ వరదల్లో 23 మంది ఆర్మీ సిబ్బంది సహా పలువురు గల్లంతయ్యారు. ఆర్మీ క్యాంప్‌లోని పేలుడు పదార్థాలు, ఆయుధాలు కొట్టుకుపోయినట్లు ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. మరో గ్లాసియర్ (హిమానీ నది) పేలుడుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. లాచెన్ సమీపంలోని షాకో చో సరస్సు పొంగే అవకాశం ఉండటంతో.. అధికారులు స్థానికులను ఖాళీ చేయిస్తున్నారు. అలాగే పర్యాటకులు తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. లాచెన్ మరియు లాచెంగ్‌లలో సుమారు 3,000 మంది ప్రజలు చిక్కుకుపోయారు. మోటార్ సైకిళ్లపై అక్కడికి వెళ్లిన 3,150 మంది కూడా వరదల కారణంగా చిక్కుకుపోయారు. ఆర్మీ, వైమానిక హెలికాప్టర్‌లతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు సిక్కిం చీఫ్ సెక్రటరీ విజరు భూషణ్ పాఠక్ తెలిపారు.

## నాలుగోసారి యథాతథంగా వడ్డీ రేట్లు : ఆర్‌బిఐ



**టీ మీడియా, అక్టోబర్ 6, ముంబై:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక వడ్డీ రేట్లను వరుసగా నాలుగోసారి యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. సెంట్రల్ బ్యాంక్ మానిటరీ పాలసి కమిటీ (ఎంపిసి) సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బిఐ గవర్నరు శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. ద్రవ్యోల్బణంపై అనిశ్చితి కొనసాగుతోందని, బ్యాంకింగ్ వ్యవస్థ నిలకడగా ఉందని అన్నారు. పప్పు ధాన్యాలు, నూనె గింజలు వంటి కీలక పంటల సాగు ఖరీఫ్‌లో ఆటంకం ఏర్పడటం, రిజర్వాయర్‌లలో నీటి నిల్వలు తగ్గడంతో అంతర్జాతీయంగా ఆహార ధాన్యాలు, విద్యుత్ ఖర్చులు పెరిగాయని .. దీంతో ద్రవ్యోల్బణం పెరిగిందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉంటుందని, వచ్చే ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 5.2 శాతానికి తగ్గవచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది.

## ఇరాన్ మానవహక్కుల కార్యకర్తకి నోబెల్ శాంతి పురస్కారం



**టీ మీడియా, అక్టోబర్ 6,స్టాక్ హోం :** ఇరాన్ మానవహక్కుల కార్యకర్త నర్గెస్ మొహ్మదికి నోబెల్ శాంతిపురస్కారం దక్కింది. మహిళల అణివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసినందుకు ఆమెను ఈ అవార్డుతో గౌరవిస్తున్నట్లు నోబెల్ జ్యూరీ శుక్రవారం ప్రకటించింది. ప్రస్తుతం ఆమె జైలులో ఉన్నారు. ఇరాన్‌లో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా, మానవ హక్కుల కోసం మరియు అందరికీ స్వేచ్ఛను అందించేందుకు నర్గెస్ చేసిన పోరాటానికి గాను ఈ ఏడాది శాంతి పురస్కారానికి ఎంపిక చేసినట్లు జ్యూరీ ఓ ప్రకటనలో తెలిపింది. ఆమె 13 సార్లు అరెస్టవగా, ఐదు సార్లు దోషిగా తేలారు. మొత్తం 31 సంవత్సరాల జైలు శిక్ష మరియు 154 కొరడా దెబ్బలు తిన్నట్లు పేర్కొంది. ఆమె మహిళల హక్కులు మరియు మరణశిక్ష రద్దు కోసం విస్తతంగా ప్రచారం చేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బాలీవుడ్ నటుడు



**టీ మీడియా, అక్టోబర్ 6, తిరుమల :** ప్రముఖ బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ శుక్రవారం తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అనిల్ కపూర్‌కు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. అక్టోబర్ 6 అనిల్ కపూర్ నిర్మించిన 'థాంక్యూ ఫర్ కమింగ్' చిత్రం విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇక బాలాజీ మోషన్ పిక్చర్స్ పతాకంపై థాంక్యూ ఫర్ కమింగ్ చిత్రాన్ని ఏక్తా కపూర్, శోభా కపూర్, రియా కపూర్, అనిల్ కపూర్ లు సంయుక్తంగా నిర్మిస్తుండగా.. రియా కపూర్ భర్త కరణ్ బూలానీ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. భూమితో పాటు షెహనాజ్ గిల్, అనిల్ కపూర్, కుషా కపిల, నటాషా రస్తోగి ప్రధాన పాత్రలు పోషించారు.

## ఓటర్ లిస్టులో పేరు ఉందో లేదో తప్పకుండా చూసుకోవాలి

- తహసిల్దార్ వనజ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 6, జన్నారం:** ఓటర్ లిస్ట్ లలో పేర్లు ఉందో లేదో చూసుకోవాలని మండల తహసిల్దార్ వనజా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలలో నూతన ఓటర్ లిస్టును అతికించడం జరిగిందని తెలియజేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోని పురుషులు స్త్రీలు ఓటర్ల డ్రాఫ్ట్ ఓటర్ పబ్లికేషన్ తేదీ 19 ఆగస్టు 2023 నాటికి 40, 442 మంది ఉన్నారని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం తేదీ 19 సెప్టెంబర్ 2023 వరకు ఓటర్ సవరణ, కొత్త ఓటర్ నమోదు ప్రకారం ఫైనల్ ఓటర్ పబ్లికేషన్ తేదీ 4 అక్టోబర్ 2003 నాటికి 42 520 మంది ఉన్నారని, తాజాగా 2078 మంది ఓటర్స్ పెరిగారని తెలిపారు. అన్ని గ్రామాలలో ఫైనల్ ఓటరు జాబితా సంబంధిత పోలింగ్ కేంద్రాలలో అతికించడం జరిగింది. కావున ఓటరు దారులు మీ మీ పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్ లిస్టులో పేరు ఉందో లేదో తప్పకుండా చూసుకోవాలని తెలియజేస్తూ, ఓటర్ లిస్ట్ మీ గ్రామంలోని బూత్ లెవెల్ అధికారి వద్ద కూడా ఉంటుందని ఓటర్లు గమనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాడి మురళి,ఆర్ఐ భానుచందర్, బూత్ లెవెల్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.